# అనాగతం:

కీ. శే. పూడిపెద్ది వెంకటరమణయ్య

★

"ఎవరది?"

మధ్యాహ్నం ఒంటిగంట దాటిన వేళ. ఎండ కాలం తలమాసే దినాలు. పనిచేసి అలసిన పడుచులు పైట చెరగయినా పరచుకొని పడుకొన్న కూర్కు సమయం. నిద్ర పట్టేపట్టడం నీలానికి. కన్నులు మూసికొన్నే అడిగిందా ప్రశ్న "ఎవరది?"

"నేనమ్మా! నేను" దీనంగా, లోతుగా వినబడింది స్పష్టంకాని ఆ జవాబు.

"ఎవరా నేను? ఈ అహంకారమే పాడు చేస్తూంది లోకాన్ని" నీలం లేచి పైట సర్దుకొని చెదరిన ముంగురుల చెవులసందుల నిమిడ్చికొంటూ ఆవులించింది. ఆమె కనురెప్పలు భారంగా వాలి ఉన్నాయి. "అబ్బ! ఎవరో! శ్యామలగారి దాసీయేమో! ఎవరయితేనేం నేను లేవక తప్పదు. తలుపు తీయక తప్పదు."

"అమ్మా" అవలనుండి పిలుపు.

"వచ్చే! వచ్చే! కాస్త తాళమ్మా నీ వెవరో గాని" దడక్కున గడియ తీసింది నీలం.

నీలం ముఖం మెఱపడ్డాది. బొమలు ముడిపడ్డాయి. తీక్ష్ణంగా చూచిందామెవైపు.

తుప్పజుట్టు—అక్కడక్కడ గడిపోచలూ ఎండుటాకుల తునకలూ చిక్కుపడ్డాయా చింపిరితలలో. చేతి పొడవాటి పసరాకు రొడ్డకట్టతో, దీనంగా చూస్తూ నిలబడ్డాదామె వడలి లోతబడ్డ ముదుసలి చెక్కిళ్లలో పేద నవ్వు తొలకబోయి వెలిసిపోతూంది. భయభక్తులతో ఆ ముదుసలి తన చేతి ఆకురెమ్మలు చూపి నీలాన్ని ప్రార్థనార్థకంగా చూచింది.

"బాగుంది తెపరొడ్డ వాలకం. నిన్నం పిలక పంచేసా పిలిచేనా? తేగాతేగా అపురూపమయిన వస్తువు తెచ్చేవులే! ఈ భాగ్యానికేనా ఇల్లు కదలించేసేవు? చెబాను! వెళ్లు! వెళ్లు" తలుపు వేయబోయింది నీలం.

ఆ ముదుసలి రెండుచేతులూ ద్వారంలోకి చొనిపి ఆపింది.

నీలం నాకు వద్దన్నానుకానూ?

ముదు: మహామంచి ఆకు తల్లీ. చూడాలా పరిమళిస్తూందో! ఆ భూమిని పుట్టిన ఆకంతా ఇలాటిదే!

నీలం: ఎందుకే సోదె? నాకు జరూరు లేదన్నానుకానూ?

ముదు "అందరూ అలాగంటే ఎలాగమ్మా. కష్టపడి ఏరితెచ్చిన ఆకు! కడుపు చూడమ్మా ఎలాగ వెన్నంటుకొనిపోయిందో! అని పైట తొలగించి కడుపు చూపింది. ఎడమ చేతితో దానిని చరచి తడుముతూ .."

నీలం: (ముఖాన రొసరొసలతో) అయితే కడుపుమంట అని అడుక్కో. అంతేగాని యీ శివాచారి వేషమెందుకూ?

ముదు "అమ్మా! ఇది పెద్ద పట్నం. ఎంతయినా ఆకు చెల్లుతుందని ఆగంపెడాకు తెచ్చేను. అందరూ వద్దంటే ఏంచేసేది?

నీలం ఇదేమిటే వింత సాధింపు? మాకు వద్దంటే వినవూ? మొఱ్రోమంటే పెళ్లిలాగుంది!




లోహపు చెలామణిలో జనులయందు కలిగిన కలహములను, కొట్టువ్యవహారములను చూచి కలవరము చెందిన బుద్ధిశాలియగు ఒకరాజు, లోహము కల్తీచేయబడలేదని పూచీ యిచ్చుటకు పాళాలమీద తన సీలుతో ముద్రవేయుటకు సంకల్పించెను. కాలక్రమమున క్షుద్రరకపు లోహములకు బదులుగా బంగారు, వెండి ఉపయోగములోనికి వచ్చెను. ఈ విధముగా కడ్డీల ప్రమాణము తగ్గిపోయెను ఈ రూపమున మొదట నాణెము వెలసెను ఇట్లు జరిగి కొన్ని వేల సంవత్సరము లయ్యెను. క్షుద్రలోహములతో ప్రజలు నాణెములను తయారుచేయుటను రాజు నిరోధింప జాలకుండెను ముఖ్యముగా, పోలీసువారు అసమర్థులైనప్పుడు, రాజు యుద్ధమునకు వెడలినప్పుడు యిట్లు జరుగుచుండెను హుమాయూన్ గంగానదిలో మునిగిపోవుటనుండి తప్పించుకొన్న సందర్భములో తోలుబిళ్లలను చెలామణి నాణెములుగా చేసెను జ్ఞప్తికి తెచ్చుకొనుడు. రాజవంశములు తరచుగా మారుచుండుటవలన, ధనముయొక్క విలువ తారుమారగుచుండెను.

ధనముయొక్క విలువ ఇట్లు అనిశ్చయమై యుండుటనుబట్టియు, పరిపాలనలు తరచుగా మారుచుండుటను బట్టియు, దాచుకొనుటకు ప్రజలలో ఉత్సాహము తగ్గెను. ఇంతేకాకుండ, దాచుకొన్న ద్రవ్య మేదియైనను భద్రత కొరకు పాతిపెట్టబడుటమూలముగా అనేక సందర్భములలో నష్టమయ్యెను

ఈ రోజులలో పైకపు విలువ అప్పుడప్పుడు మారునట్టి అపాయము లేదు, పైకము కూడబెట్టుకొనవలెననిన, దానిని దాచుకొన నవసరము లేదు మీ ధనమును పెట్టుబడిపెట్టి, అందువలన మీరు మంచి ఫలితమును పొందవచ్చును నేషనల్ సేవింగ్సు సర్టిఫికేట్లలో పెట్టుబడిపెట్టిన ద్రవ్యము పూర్తిగా భద్రమైనది, గడువు నాటికి దాని విలువ నూటికి 50 వంతులు అధికమగును అనగా, ప్రతి రూ 10 లు 12 సం॥ల తర్వాత రూ 15 లు అగును వడ్డీమీద ఆదాయపు పన్ను లేదు ఇప్పుడు మీరు రూ 5 లు మొదలు రూ 15,000 ల వరకు ఏ మొత్తమునైనను పెట్టుబడి పెట్టవచ్చును (కొద్ది మొత్తములను దాచుకొనువారు అ 4 లకు, అ 8 లకు, రూ 1 యకు నేషనల్ సేవింగ్సు స్టాంపులను కొనవచ్చును / సర్టిఫికేట్లను యిప్పుడు 18 నెలల తర్వాత రొక్కముగా మార్చుకొనవచ్చును (ఏడు పాడుల సర్టిఫికేట్లకు 12 నెలలు.)

## ముందు అవసరములకుగాను దాచుకొనుడు

# నేషనల్ సేవింగ్సు సర్టిఫికేట్లను కొనుడు

**ఇది జనాదరణనుపొందిన పెట్టుబడివిధానము**

పోస్టాఫీసులలోను, గవర్నమెంటువారివలన నియమింపబడిన అధికారముపొందిన ఏజంట్లవద్దను, సేవింగ్సు బ్యూరోలలోను దొరకును

AC 213 TG.

ముదు (చిన్నబోయి) కాస్త వెనుకకు తగ్గి ఇందులో ఇంత వాదించడానికేముందమ్మా! పదులా? భాగ్యాలా? పుట్లా! పందుములా? కొణిగెడు నూకలకి కొమలిస్తానన్నాను ఇంతకూ, పనికి మాలిన వస్తువు గాదు కాస్త వెలపెట్టి యీ రొబ్బలు పుచ్చుకొండమ్మా రెండు జాములు తిరిగిపోయిన వేళ- ఎండకు వెన్న చిటచిటలాడి చుఱ్ఱుమంటూంది. చాకు నూకలు పెట్టి నీవీ యాకు కొందువా? చాలు- నా కొంగున కొంచెం నూకలున్నవి. అవీ యివీ కలిపి కాచుకుంటాను

"ఆమె ముఖాన చెమటతోపాటు జాలికూడా వరదలై పారుతూంది. సగం తెరచిన నీలం కళ్లకేమీ కనబడలేదు

నీలం: ఒసేవ్! ముసలీ! నీకిది తగదు. పనికి మాలిన వస్తువు తెచ్చికొనుమని తగవు పెడతావేమిటి?

ముదు: ఇది పనికిమాలిన వస్తువు కాదమ్మా. మీవంటివారికిలేనిదే తాలింపే పెట్టరే. కరివేపాకు కమ్మన నేను మీకు చెప్పాలా? అమ్మా! కొద్దిగా తీసుకోండి.

నీలం బాగుందే! నీ మొండితనం! కడుపు మంట అయితే గంజి పొయ్యమని అడుగు గాని అందులో మళ్ళా యీ వికారమేమిటి? పెట్టిన వాళ్లకు ఫలం దక్కకుండానా? అబ్బ! ఎంత దానివే!

కన్నులింతగా విప్పి ముదుసలి ముఖం తేరి చూచింది నీలం. ఆ వాడు పెదవులలో, ఆ ముడుతల కనుగొల్పలలో ఏదో గాఢమయిన దైన్యం ఆమె కన్నులలో నూదిమొనలవలె తాకింది. నిదానించి చూడలేకపోయింది. కొంచెం భూతదయకూడా రేగింది ఆమెలో.

సగ మోరవాకిలి విడిచి లోనికి వెళ్ళి సోలతో నూకలు తెచ్చింది నీలం.

"పట్టు-కొంగు పట్టు-ఈ నూకలు గంజి కాచుకో!" అంది.

ముదుసలి కను లానందబాష్పాలతో నిండేయి. "నా తల్లి! నా తల్లి!" అంటూ వెనుదిరిగింది. వెళ్లిపోతూందని నీలం తలుపు వేసుకోబోతూంది. తట్టలోనిది మరింత ఆకు తీసి "ఇదిగోనమ్మా నీవు పెట్టిన వెలకు" అంటూ కరివేపాకు లోగుమ్మంలోకి పడేసి ముసలిది నూకలు పోసిన కొంగు జాగ్రతగా నడుముకట్టున చెర్చి ముడిచికొని కను లరచేత తుడిచికొని తట్ట తలెత్తుకుంటూంది.

నీలం వద్దు వద్దు. నాకీ గొడవద్దన్నాను కాదా? ముసలి వెళిపోకు ఈ గొడ్డ తిసికొనిపో! నా యింట్లో తొక్కు పోసిపోకు

"ఉండనీవమ్మా!" అంటూ ఆ ముదుసలిది నిర్లక్ష్యంగా మెట్లుదిగి వెళిపోతూంది. నీలం దాని పట్టుదలకు కోపం తెచ్చుకుంది గుమ్మంలోని కరివేపాకు ప్రోగుచేసి పట్టుకొని దాని తట్టలో పడవేయవలెనని వడవడి వెళ్ళింది ఆ ముసలి అంతదూరం పోయింది.

అక్కడ బురదకాల్వలోకి ఆ ఆకంతా విసిరేసింది నీలం. "ఓసీ మొండి ముసలిదానా? ధర్మానికి నూకలిచ్చేను గాని నీ ఆకులకు కాదు ఇదిగో నీ ఆకు నీవు తీసికొనిపోకపోతే నేను గ్రహించినట్టరం చేసికోకు కమ్మనంతా కాల్వకు పట్టనీ! పో! భడవా ముండా! కుమాటురా! చెబతాను" (ఇంటి మెట్లెక్కి) అబ్బ! ఎంత తొక్కపోసింది బంగారంవంటి నిద్ర పాడు చేసింది అని ఇంకనూ గడపలో రాలిన ఆకుతేరి అవల పారవేసి తలుపు వేయబోతూంది.

మెట్లమీద జోడు చప్పుడయితే రెండు తలుపుల నడుమనుగల ఎడంలోనుండి ఆవలకు చూచింది. భర్త "ఏమి చెప్మా అవేళ వచ్చేరావు? కచేరీనుండి!" తలుపు బారుగా తీసి వాని ముఖం తేరి చూచింది.

"ఏమీ? కచేరీయా!"

భర్త, భాస్కరం, తొందరగా వచ్చి "కచేరి ఉంది; అదెక్కడకు వెళ్ళాలి?" అంటూ నీలాన్ని దాటుకొని ఇంట్లోకి వెళ్ళేడు తలుపు గడియ బెట్టి నీలం వాని వెంట నడచి. ఏమి కారణం? అని ఆలోచిస్తూంది అన్నివిధాలా? కచేరీకోటూ పాగామాత్రం తీసి చిలుకకొయ్యను బెట్టి "నీలం? నిద్రపోతూ ఉంటావనుకున్నాను. ఏం? ఈవేళ నిద్రపోలేదూ?"

నీలం: నా నిద్ర మాటకేంగాని మీరిప్పుడే, కచేరినుండి వచ్చేరేమీ?

భా: (సర్దుబాటుగా) ఏమీ లేదు. దొర క్యాంపు వెళ్ళేడు. పనేమీ లేదు చేయడానికి. తోచింది కాదు కచేరిలో. ఆబసంతికి ఆకలి లావని నాకు విపరీతంగా ఆకలివేసినట్టనిపించింది. అనిపించడం ఏమిటి, ఆకలేను. మధ్యాహ్నం భోజనం ఏమీ సరిపడినట్టులేదు. కొంచెం కాఫీ పొందలానే త్రాగుదామని ఇంటికి వచ్చేను.

నీలం: అలాగయితే కట్టీ కాఫీ యేమిటి? ఏదయినా ఫలాహారం చేస్తాను

భా: తేలిగ్గా తయారుచేసేదే అది. తల నెప్పి, చాలా ఆకలిగా ఉంది

నీలం: ఎంతలో పని? సజ్జెల్లో పిండి కలిపి గారెలు పొయ్యనా?

భా: నూనెలా? వద్దు, అవి తింటే నా దాహం విపరీతమైపోతుంది నూక ఉంటే కాస్త ఉప్మా చెయ్యి.

నీలం: ఓ! ఉంది. తెల్లవారినూక— మొన్ననే మిల్లాడించేను

భా: నెయ్యి అదీ బాగావేసి విరవిరలాడుతూ ఉండేలాగు చెయ్యి. అందాకా ఈజీచెయిర్లో ఆకలినిద్ర పోతాను, అంటూ కన్నులు మూసుకున్నాడు. తలగడా భర్తకిచ్చి నీలం వంటయింటిలోకి వెళ్ళి పొయ్యి రాజబెట్టింది. నూక జల్లించింది.

కడుపు పెట్టి పొయ్యిదగ్గర పెట్టి మూకుడు కాలేసింది "ఆయన ఆకలి అనడమే అపురూపం. ఏ ఆదివారం శెలవరోజైనా కట్టీ కాఫీయేనా, వద్దంటారు ఫలాహారమంటే. కమ్మగా చేసిపెట్టడానికే ఆదుర్దా. నాకేమో కాలక్షేపమే ఉండదు మధ్యాహ్నం, నిద్ర! అన్ని వంటలూ అతికష్టంగా చేయగలను కూడాను" మిరపకాయ ముక్కలుగా విడదీస్తూ అనుకుంటోంది నీలం.

మూకుడు వేడెక్కనిచ్చి నెయ్యి రెండు గరిటెలు వేసి, మినపప్పూ మిరపకాయ ముక్కలూ కొద్దిగా అల్లం చిగుళ్లూ దానిలో పడేసింది. చేయి వేడికి బెదిరినట్టు జంకిందామెకు. అటు చేయితీసి "అమ్మ! అగ్గి లేకపోతే ఏమి! సుచికి అనువయిందని కాని ఆయనకు కావాలి! మహా భాగ్యం! దీనికింత ఆలోచనకూడానా? ఆలోచించడానికి తగిన వస్తువా? ఎక్కడపడితే అక్కడే అది. వారం రోజులక్రిందట ఆ పాత చేదలో కొంచెం పడేశాను. వాడినా వాసన ఉంటుంది" అది తా ఒకటే ఊహాగా చెప్పటంతో కాలంకంటే తక్కువ కాలంలో పొడమి అడిగింది.

దీమాగా నడచి పంచలో వేలుతూన్న పాత గిటారు చేదలోకి చేయి పెట్టి వెతకులాడింది. భర్త, ఫలాహారం. ఇవే అప్పుడామె తలపువంటివ



కబళేశాలు ఉత్సాహంతో పిల్లయొలుకుతో చిన్న పాట ఉయ్యాలపాట, ఊగులాడే చేదను చూచి, మొదలెట్టింది అందులో ఎందుదయినా ఆకు ఉండి తీయకుంది ఏమవుతుంది? తాను పెట్టినది? ఈ ధైర్యం ఉండి ఆమె నారంగింకంగా ఆశ్రయించి వెతగింది.

"లేదు-ఏమో! పొడుముండా-అదు పారేశానేమో-వెతకేదేమిటి?" వెనుదిరిగి పొయ్యివైపు చూసింది.

"ఉండాలేమో! కష్టపడి చేసేక కమ్మగా లేదంటే... అలాగనకపోతే మాత్రం? మన శ్రద్ధకు లోపం కాదూ?" చిన్న నవ్వు నవ్వుకుంది. భాగ్యమా బంగారమూ? దొరకని వస్తువా? అలాగే సరి. దానితో పనా? పంతమా! అల్పానికింత ఆర్భాటం ఏమిటి? వీధిలోనే అమ్మాడుతూ ఉంటుందా ముండ! నాతో ఇంతసేపు గిసులాడింది ప్రక్కయింటనే ఉంటుంది పోనీ! ఎందుకు కాదనాలి" అనుకుంటూ ఈవలకు వచ్చింది.

ఈజీచెయిర్లో భర్త నిద్రపోతున్నాడు గురక పెట్టి మెల్లగా అడుగులు పెట్టి వీధితలుపుదగ్గరకు వచ్చింది. గడియ బెట్టు తీసింది. కాస్త సత్యం ఉపయోగించవలసి వచ్చింది అలక్ష్యం స్ఫురించిందామెకు. తత్తరపడి తలుపు తెరిచింది. కొంచెం చీదర కలిగిందామెకు వెంటనే పంతం పెల్లకత్తింది.


తలుపు తెరచికొని మెట్లు దిగి రస్తా అంచున ఇంటిగుమ్మముంటి నిలచింది అటూ యిటూ వీధికొసకి చూచింది. కుడివైపునుండే వారుగు పుల్లమ్మ వస్తూంది మంచినీళ్ళ బిందె నెత్తిని పెట్టుకొని. "ఏం! పొమ్మను ఏమో అనుకున్నాను కనబడకపోతే పోతే-దీనినుండేలా ఏమిటి సృష్టి" పుల్లమ్మ నీలాన్ని పలకరించి "నీలమ్మక్కా ఏమిటలా ఎదురుచూస్తున్నావు?"

"ఏమీ లేదక్కా?"

"అలాగంటే నేనెలా నమ్ముతాను. ఎవరికోసమో చూస్తున్నట్టు నీముఖమే చెబుతోంది!"

చిన్నబోయింది నీలం; హృదయంలో ఆమె ఆత్రపడినట్టు ఒప్పుకోకపోయినా! ముఖాన ఆత్రత ప్రాకింది. "అల్పాని కాత్రత యేమిటి?" అని ఆమె అనుకుంది.

"బరువుతో ఉన్నాను అక్కా! రా! లోపలకు రా!" అంది పుల్లమ్మ.



ఒక్క సీసా కడిగి బాగుచేయాలంటే మనకి బోలెడంత శ్రమ, కర్చు, కాలయాపనాను. చూడండీ, కొత్తగా బ్రిటన్‌లో కనిపెట్టిన ఈ యంత్రం ఎంత తమాషాగా వున్నదో :—ఇది ఒక్క గంటసేపట్లో కొన్నివేల సీసాల్ని అవలీలగా పరిశుభ్రం చేసేయగలదు. ఇటువంటి సూక్ష్మపరికరం ఔషధకర్మాగారాలకు, రసాయనిక కర్మాగారాలకు చాలా అవసరంకదా.

---

రానంటే ఏమని అడుగుతుందోనని. కరివేపాకు కోసం కనిపెట్టుకొని ఉన్నానంటే నవ్వుతుందో హేళన చేస్తుందో.

"వస్తాను గాని అక్కా" అంటూ నీలం పుల్లమ్మగారి యింట్లోకి వెళ్ళింది ఆమె వెంట, సావిట్లో నిలబడ్డాది. పుల్లమ్మ బిందెతో లోపలి యింట్లోకి వెళ్ళింది. నీలం నేరంచేసినట్టు నిలబడ్డాది. ఏదో బరువుగా ఆమెమీద పడేటట్టు ముడుచుకుపోయింది.

వస్తూన్న పుల్లమ్మను చూచి కనుబొమ్మను విప్పినట్టు చిన్నముఖాన్ని పెద్దదిగా చేసుకుంది. నిర్లక్ష్యంగా చూడబోయింది. లక్ష్యం వెంటనే కనబడుతూండా చూపులో. తేలికగా నవ్వబోయింకా నవ్వులో చిరునీడలు ప్రాకుతున్నాయి.

పుల్ల : కూర్చో అక్కా! ఏమిటో అదోలా గున్నావు.

నీలం : ఏమీ లేదక్కా. ఏమంటుంది, ఏమేమిటో అలా ఆలోచిస్తూ నిలబడ్డాను అన్నట్టు! అక్కా! కరివేపాకు రెబ్బగానీ వుందా ఇంట్లో!

పుల్ల : ఉండాలి. కూరలసజ్జలో చూస్తానుండు.

నీలం (ఆఁ! ఉండకేమవుతుంది. గడియలో గంపెడాకు తేవచ్చు గదా వు చాలక) అని కాస్త ధైర్యంగా నిలబడ్డాది.

పుల్లమ్మ వట్టి చేతులతో తిరిగివచ్చింది. నీలమ్మ ధైర్యం చెదిరింది.

అంతేవరకు తనకు చేరువగా కనబడ్డ కరివేపాకు దూరమయి మురిపిస్తూంది. వెళ్ళిపోడానికి వెనుదిరిగింది పుల్లమ్మమీద కొంచెం కోపం రేగింది. పుల్లమ్మ పాడుముండా కరివేపాకుకంటె నీరసంగా కనబడ్డది నీలమ్మకా క్షణంలో కరివేపాకే భాగ్యవంతూండే! చీదరించుకున్నముఖంతో "వెడతానక్కా'' అంటూ వెంటనే అని తిరుగా వీధిలోకి వచ్చింది

వీధి పొడుగునా పరికించిచూచింది ఊడ్చిపెట్టినా ఉట్టిపేపే చూచిన ఆశ మొలకెత్తింది. ఒక లిప్తమాత్రం గాలించి ఎంతోసేపు చూచినట్టనుకుంది. నిరాశ అంకురించింది నిలబడలేకపోయింది. కదలలేకపోయింది. అల్పవిషయానికంత అలజడి ఆమెకిష్టంలేదు కాని ఆ లోపం ఆమె హృదయాన్ని మట్టిపెట్టి మరీ తాండవిస్తూందామె ముఖాన. పైటచెరుగుతో ముఖం తుడుచుకుంది. ముఖమెఱ్ఱబడి వేడి క్రక్కుతూంది ఎప్పటి నైరస్యంతో ఆకు ఊసే మరచిపోవడానికి హృదయాన్ని అదలించుకుంది వేడెక్కి కదలిన కత్తి హృదయం ఎంత అదలించినా కరివేపాకు రెబ్బలుగానే మారి ఆమె బుద్ధిచైతన్యంతో ఊగడం మొదలెట్టింది.

''ఆయనకు ఫలాహారం! నాకేఅయితే అల్లం చాలు అదీ లేకున్నా బాధలేదు. ఏమనుకుంటారో! పనికిమాలిన ఆకుకూడా భాగ్యదేవతలా ఊరించడమేమిటి అందకుండా! ఛీ! దీనికోసమింత తహతహ అనుచితమే.'' గుసగుసలతో ఆ ఊహను త్రెంచిపారేశాననుకొని వెనుకకు లాగే హృదయాన ఏదో ఔన్నత్యం నూలొక్కలిపి తన యింటివైపు అడుగులు పెట్టింది.

గాలితో కరివేపాకువాసన ఆమె ముక్కుగాన కొట్టింది. అటుచూచి యిటుచూచి అనుకోకుండా ప్రక్క బురదకాల్వవైపు చూచింది

గడియక్రింద నామె పారవేసిన కరివేపాకు రెబ్బలు, కొడ్డ, సందెడు రెమ్మలు, నేయి కన్నులతో హేళనగా ఆమెను పలుకరించి, కనుగిలిపి, వెక్కిరించినట్టయింది. పరిమళపు పలుకులతో ఆమె నెగతాళిచేసినట్టయింది.

"ఎలా నను చేరవస్తావో రా, రా!'' అని ఊరించినట్టయినది. కలిమి ఇచ్చిన అల్లునిలాగు కనబడాయా ఆకామెకు

"ముండాగోడ! మురిసిపడిపోతూంది!" ఇలాటి చేతకాని నిరసనమింకా ఆమె హృదయంలో అమూలా ఈమూలా ప్రాకుతూంది తానలా ఆ ఆకు చూచి నిలబడిపోయినట్టు గుర్తించింది. దీనికోసమింత దీనంగా తిరగడమా? అనుకుంది. ఇంటి గుమ్మమెక్కపోయి తిరుగా ఆ కాల్వలోకి చూచింది "నేను పారేసిందేగా? ఈ ఆకు" నిరసనం తెచ్చుకోపోయింది.

అన్నీ మరచిపోవాలని దృక్కులు మరలించుకొని మెట్లెక్కి ఓరవాకిలి తొంగించింది. విరమించిన ప్రయత్నం వికవికలబోతూంది. తిరుగా కరివేపరెబ్బ లతితరించే యామె కన్నులలో. కన్నుల పైటచెరగుతో తుడుచుకుంటూ లోగుమ్మంలో కాలుపెట్టి లోపలకు చూచింది ఎదుటి ఈజీకుర్చీ కట్టిడే, భర్త, వాని ఆకలి, ఫలాహారం, తనవిధి, ఆలస్యం, ప్రేమ, గానిలో లోపం, భర్త మనస్సు, నైరస్యం. తన అశ్రద్ధ, అలక్ష్యాల పరిణామం, ఆమె మనస్సప్పుడు బంకమట్టిలాగు సాగిపోతుంది.

భర్తకు, గడిఆకలి పడినదేమో, ఈ ఆలస్యమున కలవడి కలిగించేమో, దీని నలక్ష్యంగా లక్షించేదేమో! ఇలాటి ఊహాలు, దొడ్డిసంభావనలు తొట్రుపడే బొట్లులాగు తొడుత్రొక్కుడుగా పరిగెత్తేయి —బాణాసంచాలోని అగ్గిపూవుల లాగు. అట్టే పొడమి అట్టే ఆరి.

ఆమె తారాజువ్వలాగు రయిమని ఇంటిలోనికి వచ్చింది. భర్తకోరకా గదిలోకీ ఈ గదిలోకీ చూచింది. వంటయింటిలో భర్త సకిలించినట్టు వినబడిందామెకు. ఒకమారుగా వాని దృక్పథం పాయలయి తని కాళ్ళక్రింద అగాధం తెరచినట్టయింది. మాటనొక్కినట్టు వంటయింటి గుమ్మమీవల నిలచిపోయి లోపలకు జంకుగా చూడబోయింది. భర్త గద్దదికసవరించుకొనుట వింది. ఆమె కొడలు జల్లుమంది. కాళ్లు వణికినవి. ఆలస్యమునకు విసివికొని తానింట లేకుంట గుర్తించి తానే ఫలాహారం చేసుకుంటున్నాడు కాబోలు!

ఇల రొంగిరిపోయి పట్టుకుని కన్నులుమూసి విప్పింది. కాస్త తాళిలోనికి చూచింది. పోపుమాడుడు నేలకుబెట్టి ప్రొయ్యి ఆర్పుతున్నాడు దాసక్కరం పోపుఘాటులో దగ్గుతూ, పొగరాటులో కన్నీరు రుతూ.

"కరివేపాకు అలక్ష్యం కట్టుకున్నవానిదాకా ఈడ్చింది (పుల్లమ్మ పొల్లుదనం అలాగుండగా) కన్నీరు నిండింది నీలానికి తప్పుకోలేని తప్పు చేసేననుకుంది. భర్త వెనుక నిలబడ్డాది దీనంగా దిగులుగా అల్పంగా, అనాగతంగా.

ANANDAVANI is printed by V. AZIZULLA at Deccan Times Press Madras
and published by V. KALIDAS, at 18 Thambu Chetty Street, Madras.
Editor: V. KALIDAS Associate Editors Andra Seshagiri Rao B.A. Mudda Viswanadham